**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్దా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 198 పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 02-01-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# భారీగా పెరుగనున్న బియ్యం ధరలు

- భారీగా పెరుగనున్న బియ్యం ధరలు
- 26 కిలోల బస్తా ధర రూ.2000...



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలకు రెక్కలు రాబోతున్నాయి. జనవరి నెలాఖరుకు భారీగా పెరుగుతాయని మిల్లర్లు అంచనా వేస్తున్నారు. వరుసగా మూడేళ్లుగా దిగుబడులు తక్కువగా ఉ ఒడటంతో పాటు ఈ ఏడాది మిగ్‌జాం తుఫాను దెబ్బకు పంటలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయాయి. అన్నదాతల కష్టాలు పెద్దగా వెలుగులోకి రాకపోయినా ఆ ప్రభావం ధరలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ ఏడాది పంటలు చేతికి వచ్చే సమయానికి కోస్తా జిల్లాలను తుఫాను ముంచెత్తింది. దీంతో రైతులు పండించిన ధాన్యాన్ని దక్కించుకోలేకపోయారు. నవంబర్ చివరి వారం నుంచి డిసెంబర్ మొదటి వారమంతా ఏపీతో పాటు తెలంగాణలో వర్షాలు కురిశాయి. మిగ్‌జాం ప్రభావానికి కోతలకు వచ్చిన పంట పూర్తిగా వాలిపోయింది. కొన్ని చోట్ల నీటిలో నాని పోయింది. రోజుల తరబడి నీటిలో నాని పోవడంతో పనికి రాకుండా పోయింది.

ఏపీలో ఒక్క కృష్ణా డెల్టా పరిధిలో 13లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఉమ్మడి కృష్ణా, ప్రకాశం, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కృష్ణా డెల్టా విస్తరించింది. మిగ్ జామ్ తుఫాను మొదట తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో విధ్వంసం సృష్టించింది. తుఫాను తీరం దాటిన తర్వాత గోదావరి జిల్లాలు నష్టపోయాయి. ఇలా రాష్ట్రంలో వరి పండించే లక్షల ఎకరాల పంటను నష్టపోయారు. అధికారిక లెక్కల్లోనే లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. అటు తెలంగాణలో కూడా ఖరీఫ్‌లో పంట నష్టం భారీగా ఉందని మిల్లర్లు చెబుతున్నారు. దీంతో అనివార్యం బియ్యం ధరలు పెంచాల్సి వస్తోందని చెబుతున్నారు. మిల్లుల్లో ఉన్న ఉన్న ధాన్యం ఐదారు నెలల వినియోగానికి వస్తాయని, అదే సమయంలో ధరలు పెంచక తప్పదని విజయవాడ మిల్లర్లు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయడానికి అవకాశాలు లేకపోవడంతో ధరలు సహ జంగానే పెరుగుతున్నాయన్నారు.

గత నెలలో రూ.1400గా ఉన్న 26కిలోల బస్తా ధర ప్రస్తుతం రూ.1550-1600కు చేరింది. ప్రతి వారం ధరలు పెరుగుతాయని,జనవరి నెలాఖరుకు 26కిలోల బస్తా ధర రూ.2వేలకు చేరొచ్చని హెూల్ సేల్ వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో వచ్చే రబీ పంటపైనే ధరలు ఆధారపడి ఉంటాయని చెబుతున్నారు. రబీలో కూడా పంట సరిగా రాకపోతే ఈ ఏడాది జనానికి గడ్డు పరిస్థితులు తప్పవని చెబుతున్నారు.

ప్రస్తుతం మార్కెట్లో బ్రాండెడ్ రకం సన్న బియ్యం ధరలు కిలో రూ.60-62వరకు ధర పలుకుతున్నాయి. మరో వారం పదిరోజుల్లో ఈ ధరలు రూ.70కు చేరుతాయని చెబుతున్నారు. ఆ తర్వాత మరో ఐదు రుపాయలకు అటుఇటుగా పెరిగి బస్తా రూ.2వేల రుపాయల వద్ద స్థిరపడుతుందని అంచనా వేస్తున్నారు. సివిల్ సప్లైస్ మార్కెట్ ధరలు, నిత్యావసర వస్తువుల విక్రయాలపై నియంత్రణ గాలికొదిలేసి చాలా ఏళ్లైంది. ధరల నియంత్రణ, బియ్యం, పప్పు ధాన్యాల వంటి వస్తువుల ధరలపై గతంలో పౌరసరఫరాల శాఖ అజమాయిషీ ఉ ఒడేది.ఒక్క సీజన్‌లో పంట నష్టం జరిగితే అమాంతం ధరలు పెంచేస్తున్నా వాటిని నియంత్రించే చర్యలు మాత్రం కొరవడుతున్నాయి. ప్రభుత్వం నుంచి ధరల నియంత్రణ కట్టడి చర్యలు లేకపోవడంతో మిల్లర్లు ఇబ్బడిముబ్బడిగా రేట్లు పెంచుతున్నారు.ఖ

rajadhanivartalu.com
9440662699

# రాష్ట్రంలో జల కార్గో రవాణాకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రానుంది - ప్రభుత్వం





**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో జల రవాణా, కార్గో రవాణాకు సంబంధించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నదని దీనికి సంబంధించి స్టేక్ హెూల్డర్స్ అభిప్రాయాలను సేకరిస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ శ్రీ దిలీప్ కుమార్ దంతులూరి అన్నారు.

రాష్ట్రంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు గురించి స్టేక్ హెూల్డర్స్ తో విజయవాడ ' వివంత ' హెూటల్ లో బుధవారం నిర్వహించిన సమావేశం అనంతరం పాత్రికేయులకు శ్రీ దిలీప్ కుమార్ వివరాలను వెల్లడించారు.
ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు నేషనల్ వాటర్ వేస్ ఉ న్నాయని వీటి ద్వారా 8 మిలియన్ టన్నుల ఎగుమతి అవుతోందన్నారు. భారతదేశంలోనే ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్ర ప్రదేశ్ లో ముందుగా ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకున్నదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుందన్నారు. ఈ రోజు నిర్వహించిన స్టేక్ హెూల్డర్స్ సమావేశంలో 150 మంది వరకూ స్టేక్ హెూల్డర్స్ పాల్గొన్నారని వీరందరూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిలీప్ కుమార్ అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. వి. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వెజర్ యాక్ట్ ను సవరణ చేసిందని తెలిపారు. వెజర్ లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఛానల్ సర్వే అన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తెచ్చేందుకు ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ డెవలప్ మెంట్ అథారిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఎన్ టి ఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం నుండి హరిశ్చంద్రపురం లింగాయపాలెం మార్గాలలో కార్గో రవాణాకు సంబంధించి సర్వే జరుగుతున్నదన్నారు. గోదావరి నదిలో సీతానగరం నుండి తాటిపూడి వరకూ మరో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ముక్త్యాల నుండి మచిలీపట్టణం, ముక్త్యాల నుండి కాకినాడ పోర్టు కు జలరవాణా అనుసంధానం పై సర్వే లు జరుగుతున్నాయన్నారు. పెన్నా నదిలో గండికోట నుండి కృష్ణపట్నం పోర్టుకు క్రూజ్ వెజర్ రవాణాకు సర్వే జరుగుతోందన్నారు. కృష్ణా జిల్లాలో 8 ప్రముఖ ఆలయాల సందర్శన కోసం ' టెంపుల్ టూరిజం ' ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. సాగరమాల ప్రాజెక్ట్ కు సంబంధించి ఇప్పటికే ప్రిలిమినరీ రిపోర్ట్ ను అందజేశామన్నారు. రాష్ట్రంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధికి ఈ అథారిటీ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని సి ఇ ఓ కృష్ణా రెడ్డి తెలిపారు.
ముందుగా రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ గుడివాడ అమరనాథ్ రాష్ట్రంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వర్చువల్ సందేశాన్ని సమావేశంలో ప్రదర్శించారు.

ఈ సమావేశంలో జలవనరుల శాఖ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ శ్రీ నారాయణ రెడ్డి, హెరిటేజ్ క్రూజ్ కలకత్తా ప్రతినిధి శ్రీ రాజ్ సింగ్, డాక్టర్ సి. రాజగోపాలరెడ్డి, ఏ. నారాయణ రెడ్డి, కె. దినేష్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ శ్రీ భాస్కర రావు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టును ప్రారంభించనున్న ప్రధాని..



- **ఈనెల 30న అయోధ్యలో ఎయిర్‌పోర్టును ప్రారంభించనున్న ప్రధాని..**

వచ్చే ఏడాది జనవరి 22 న అయోధ్యలో రామ మందిరానికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం దాదాపుగా పూర్తి కావొస్తుంది. ఈ నిర్మాణానికి ఎంతో మంది హిందువులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. జనవరి 22న ఉ త్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో ఉన్న రామాలయ గర్భగుడిలో రామ్‌లల్లాను ప్రతిష్టించనున్నారు. ఈ అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని వీక్షించేందుకు దేశ, విదేశాల నుంచి భక్తులు అయోధ్య నగరానికి చేరుకోవడానికి ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నారు.

దీనికి సంబంధించి ఇప్పటికే ప్రముఖులకు ఆహ్వానాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అందించింది. ఇక అయోధ్యకు వచ్చే భక్తుల కోసం ఆలయ ట్రస్ట్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లను చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల చివర్లో అయోధ్య ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనున్నారు. దీంతో అయోధ్యకు విమాన సర్వీసులు ప్రారంభించనున్నట్లు ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు ప్రకటించాయి.

అయోధ్య నగరానికి విమాన సర్వీసులను నడపనున్నట్లు ఎయిర్ ఇండియా విమానయాన సంస్థలైన ఇండిగో, ఎయిర్ ఇండియా ప్రకటించాయి. తొలి విమానాన్ని ఈనెల 30 న ఢిల్లీ నుంచి అయోధ్యకు నడపనున్నట్లు ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. దీనితర్వాత రోజువారీ విమాన సర్వీసులు జనవరి 16 నుంచి ఢిల్లీ నుంచి అయోధ్యకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎయిర్ ఇండియా తాజాగా వెల్లడించింది.

30న అయోధ్యకు తొలి విమాన సర్వీసు.. ఉ దయం 11 గంటలకు ఎయిర్ ఇండియాకు చెందిన %×ఠ% 2789 విమానం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరుతుంది. మధ్యాహ్నం 12.20 గంటలకు అయోధ్యలోని మర్యాద పురుషోత్తమ్ శ్రీరామ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటుంది. ఈ విషయాన్ని ఎయిర్ ఇండియా అనుబంధ సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించింది. అయితే, అదేరోజు మధ్యాహ్నం 12:50 గంటలకు %×ఠ% 1769 విమానం అయోధ్యలోని మర్యాద పురుషోత్తమ్ శ్రీరామ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2:10 గంటలకు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటున్నట్లు స్పష్టం చేసింది.

ఈ నెల 30న అయోధ్య ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనున్న ప్రధాని... ఢిల్లీ నుంచి అయోధ్యకు విమాన సర్వీసులు ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 30న ప్రధాని నరేంద్ర మోడీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. అయోధ్య ఎయిర్‌పోర్టును అయోధ్య రామాలయం ఆకారంలోనే నిర్మించారు. అయోధ్యకు విమాన సర్వీసులు ప్రారంభం అయితే, రామ మందిర ప్రారంభోత్సవానికి వచ్చే యాత్రికుల ఇబ్బందులు తీరినట్లే. అయితే, అయోధ్య రామాలయం మొత్తం నిర్మాణం పూర్తి కావడానికి మరో రెండేళ్ల సమయం పట్టొచ్చని సమాచారం. గర్భగుడి, రాముడి విగ్రహం మాత్రం ఇప్పటికీ పూర్తయ్యాయి. మిగితా పనులు పూర్తి కావడానికి కాస్త సమయమే పట్టేట్లు కనిపిస్తోంది. ఇక జనవరి 22న అయోధ్యలో జరిగే రామమందిర ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం జరగడానికి వారం రోజుల ముందే, ప్రాణప్రతిష్ఠ వేడుకకు సంబంధించిన వైదిక ఆచారాలు ప్రారంభం కానున్నాయి. అంటే జనవరి 16 నుంచే ఈ ఆచారాలు ప్రారంభిస్తారు. ముడుపుల ఉత్సవంలో ప్రధాన క్రతువులను లక్ష్మీకాంత దీక్షిత్ నిర్వహిస్తారు. ఇప్పటికే అయోధ్యలో జరిగే వేడుకల కోసం అక్కడ టెంట్ సిటీల నిర్మాణాన్ని కూడా చేపట్టినట్లు తెలుస్తోంది.

2 bedroom 2bath Apartments for sale

Attractive Very attractive price
Location: Mangalagiri, AP
Call - 9440662699

Post your classfieds advt. on rajadhanivartalu.com/classifieds/assifieds/

Post your calendar-2024 advt. on Rajadhani Vartalu Calendar



# రైతులకు వార్షిక మొత్తం త్వరగా చెల్లిస్తారని !

రైతులకు వార్షిక మొత్తం ఇంకా చెల్లించలేదని గ్రహించడం విడ్డూరంగా ఉంది. రాజధాని అమరావతి నిర్మాణానికి ఇచ్చిన భూములకు ప్రతిఫలంగా అమరావతి రైతులకు గత 8 సంవత్సరాలుగా వారి వార్షికాదాయం చెల్లించారని మీకు తెలుసు. కానీ ఈ సంవత్సరం ఇంకా చెల్లించలేదు. ప్రభుత్వం 2023 ఏప్రిల్ లేదా మే నెలల్లో చెల్లించాల్సి ఉంది. కానీ నేటికీ చెల్లించలేదు. ప్రభుత్వం వీలైనంత త్వరగా చెల్లిస్తారని ఆశిస్తున్నాను.

పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు
అమరావతి, ఏపీ, వాట్సాప్: 9440662699 rajadhanivartalu.com

# పోటెత్తిన భక్తజనం..



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** మేడారం మహాజాతర 2024కు ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మహాజాతర తేదీలను ఖరారు చేశారు. కానీ భక్తజనం మాత్రం ముందే లక్షలాదిగా మేడారంకు తరలి వస్తున్నారు. మూడు రోజులు వరుసగా సెలవుదినాలు రావడంతో లక్షల సంఖ్యలో భక్తులు మేడారంకు క్యూ కట్టారు.

మూడు రోజులు వరుసగా సెలవుదినాలు రావడంతో లక్షల సంఖ్యలో భక్తులు మేడారంకు క్యూ కట్టారు. సమ్మక్క-సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న ఆదివారం ఒక్కరోజే సుమారు రెండు లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చి సమ్మక్క-సారక్క దేవతలు దర్శించుకుంటున్నారు. సమ్మక్క-సారక్క దేవతలకు ప్రీతికరమైన నిలువెత్తు బెల్లం మొక్కులు సమర్పిస్తున్నారు.

రోజుకు లక్షకు పైగానే భక్తులు సమ్మక్క సారక్క దేవతలు దర్శించుకోవడం చర్చగా మారింది. జాతరకి ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ భక్తులు ఇంత పెద్ద సంఖ్యలో ముందే ఎందుకు తరలివస్తున్నారని చర్చ జరుగుతుంది. అయితే జాతర సమయం వరకు మళ్లీ కరోనా కేసులు పెరిగిపోతే రావడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందస్తుగా వచ్చి సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నామని కొందరు స్థానికులు అంటున్నారు.

మరికొందరు స్థానికులు మాత్రం జాతర సమయంలో లక్షలాది మంది భక్తులతో కిక్కిరిసిపోయి ఉంటుంది. జాతర సమయంలో తోపులాటలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి కుటుంబ సమేతంగా ఆ సమయంలో దర్శనం చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందే వచ్చి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుంటున్నామని అంటున్నారు. సమ్మక్క సారక్క దేవతలకు ప్రీతికరమైన బెల్లం మొక్కులు సమర్పించడంతో పాటు కోళ్లు, మేకలను మొక్కులు చెల్లించుకుంటున్నారు

అయితే జాతరకు ముందుగానే భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిపోవడంతో అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. జాతరకు వచ్చే నాలుగు ప్రధాన రహదారులలో ప్రత్యేకంగా పార్కింగ్‌కు కూడా ఏర్పాటు చేశారు. స్థానిక మంత్రి సీతక్క కూడా ఈ రోజు మేడారంలో పర్యటించారు. జాతర అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నార్లాపూర్ నుండి వచ్చే రహదారి మొత్తం పాడైపోవడంతో వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి నేరుగా చిలకలగుట్ట వైపు వెళ్లిన సీతక్క ఆ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించే ప్రసక్తి లేదని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతరను అన్ని శాఖలు సమన్వయంతో సక్సెస్ చేయాలని సూచించారు.

# మంచు-దుప్పటిలో మన్యం




**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**

ఓ వైపు పొగమంచు కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు అటవీ ప్రాంతాలు సరికొత్త అందాలను సంతరించుకున్నాయి. అల్లూరి జిల్లా చింతూరు ఏజన్సీని మంచు దుప్పటి కప్పేస్తోంది. బారెడు పొద్దెక్కినా మంచు ముసుగు తీయడం లేదు. దీంతో ఏజన్సీ వాసులను చలి పులిలా వణికిస్తోంది. గత వారం రోజులుగా తీవ్ర మంచు ప్రభావంతో జనం గజ గజ వణికిపోతున్నారు.


ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చలి పంజా విసురుతోంది. ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోయాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో పొగమంచు కురుస్తోంది. మన్యం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఉదయం 9, 10 అయినా బయటకు రావడానికి ప్రజలు చలికి గజగజా వణుకుతున్నారు. డిసెంబర్ చివర్లోనే చలి తీవ్రత ఈ రేంజ్ లో ఉంటే .. రానున్న జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఎలా ఉంటుందో ఊహించలేము. ఏజన్సీ వాసులను చలి పులిలా వణికిస్తోంది. గత వారం రోజులుగా తీవ్ర మంచు ప్రభావంతో జనం గజ గజ వణికిపోతున్నారు.

చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఏటపాక, మండలాల్లో మంచు తీవ్రంగా కమ్మే స్తోంది. ప్రధాన రహదారులు మంచు కమ్మేయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కూనవరం శబరి బ్రిడ్జి వద్ద పొగ మంచు సూర్యుడ్ని కూడ కనపడకుండా కమ్మేసింది. ఏజన్సీ లో ఎప్పుడు లేని విధంగా మంచు కురుస్తుండటంతో స్థానిక మన్యం వాసులు చలి మంటలు వేసుకుని కూర్చుంటున్నారు. ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ మీదుగా వచ్చే వాహనదారులు మంచు తగ్గిన తర్వాత మాత్రమే రహదారిపై ప్రయాణాలు చేస్తున్నారు.

# రాజ్యసభకు మరో ముగ్గురు వైసీపీ సభ్యులు - సీఎం జగన్ ఛాయిస్ వీరే..!!







**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** వచ్చే ఏప్రిల్ లో 55 మంది రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ఏపీకి చెందిన బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన పదవీ కాలం ఏప్రిల్ తో ముగియనుంది. తెలంగాణలో మూడు సీట్లు ఖాళీ అవుతాయి. అందులో రెండు కాంగ్రెస్ కు, ఒకటి బీఆర్ఎస్ కు దక్కే అవకాశం ఉంది. ఏపీలో మగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో వైసీపీ నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నుంచి కనకమేడల రవీంద్ర బాబు, బీజేపీ నుంచి సభ్యుడిగా ఉన్న సీఎం రమేష్ పదవీ కాలం ముగియనుంది. ఈ ముగ్గురు 2024, ఏప్రిల్ 2 న పదవీ విరమణ చేయనున్నారు. ఈ స్థానాల భర్తీ కోసం మార్చిలో ఎన్నికలు జరగనున్నాయి.

ఇప్పటికే నెల్లూరు జిల్లాకు చెందిన విజయ సాయిరెడ్డి, బీదా మస్తాన రావు వైసీపీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. సీఎం జగన్ ఎవరిని రాజ్యసభకు పంపాలనేది దాదాపు నిర్ణయం తీసుకున్నారు. అందులా వేమిరెడ్డి స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన వైవీ సుబ్బారెడ్డిని ఎంపిక చేయటం ఖాయంగా కనిపిస్తోంది.

సీఎం రమేష్..కనకమేడల స్థానంలో వైసీపీ మరో ఇద్దరు అభ్యర్దులను ఖరారు చేయాల్సి ఉంది. వీటిలో ఒక స్థానం మైనార్టీ వర్గానికి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సినీ నటుడు ఆలీకి ఈ సారి సీటు ఖాయమని పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. మూడో స్థానం ప్రస్తుత పోలవరం ఎమ్మెల్యే బాలరాజుకు కేటాయిస్తారని సమాచారం. రానున్న ఎన్నికల్లో బాలరాజుకు ఎమ్మెల్యే సీటు ఇవ్వడం లేదని సమాచారం. ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలనేది సీఎం ఆలోచనగా తెలుస్తోంది. ఎన్నికల వేళ సామాజిక సమీకరణాల ఆధారంగానే రాజ్యసభ అభ్యర్దులను ఖరారు చేయనున్నారు. ఈ మూడు స్థానాలకు అభ్యర్దుల ఎంపికతో రాజ్యసభలో వైసీపీ సంఖ్యా బలం 11కి చేరనుంది. మొత్తం ఏపీ నుంచి ప్రాతినిధ్యం అందరూ వైసీపీ సభ్యులే ఉండనున్నారు.

2bhk Apartments, attractive price in Mangalagiri area Call 9440662699

## ఇది అందరి ఆట

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా గ్రామ/వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు..

క్రికెట్ - వాలీబాల్ -కబడ్డీ - ఖోఖో -బ్యాడ్మింటన్ డబుల్స్ లలో గ్రామ/వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పండుగ వాతావరణంలో క్రీడా సంబరాలు.. నేడు (26.12.2023) గుంటూరు జిల్లాలోని నల్లపాడు వద్ద ఉన్న లయోలా పబ్లిక్ స్కూల్ లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

టోర్నమెంట్ తేదీలు
26 డిసెంబర్, 2023 నుండి 10 ఫిబ్రవరి, 2024 వరకు 47 రోజులపాటు..
గ్రామ/వార్డు సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు..

రిజిస్ట్రేషన్లు
క్రీడాకారులు : 34.19 లక్షలు
ప్రేక్షకులు : 88.66 లక్షలు
మొత్తం : 122.85 లక్షలు

కార్యక్రమ లక్ష్యాలు
క్రీడల ద్వారా గ్రామ స్థాయి నుండి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం..
ప్రతిభను గుర్తించి, మట్టిలో మాణిక్యాలను కనుగొని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడం..
- క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం.

ప్రైజ్ మనీ:
నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో బహుమతుల ప్రదానం.. రూ. 12 కోట్లకు పైగా నగదు బహుమతులు, మరెన్నో ఉత్తేజకరమైన బహుమతులు..
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనండి..

rajadhanivartalu.com

## ఎన్ఆర్సి,సిఏఏ లను నిరసిస్తూ నా కవిత..

- కరీముల్లా కవిత్వం - ఎన్ఆర్సి,సిఏఏ లను నిరసిస్తూ నా కవిత..ప్రతిజ్ఞ


భారత దేశం నా మాతృభూమి
పలికీ పలికి నా హృదయం
గడ్డకట్టి కల్లోల శిఖరమయ్యింది
బోనులో ముద్దాయి గానే
నా జవసత్వం ఉడిగిపోయింది
ఏమని నిరూపించను?
నా పౌరసత్వం!
నీ కుటిల చాణుక్యాల ముందు
నీ మత విద్వేషపు చట్టాల ముందు.

భారతీయులందరూ నా సహోదరులు
మొగ్గతనం నుండే మీనార్ పావురాయినై
ఎలుగెత్తిన అజాన్ నై విన్పిస్తూనే ఉన్నా
నువ్వెప్పుడు విన్నావని!
నువ్వెప్పుడు వింటావని!
మా ముత్తాతల చెవుల్లో
నువ్వు కరిగించిన సీసం అయ్యాకే కదా!
వాళ్లు కలిమా చదివి మా
కనుపాపలయ్యింది.
కుళ్ళిన శవం కంపుగొడ్తున్న
నీ కులాల రొంపి నొదిలే కదా!
సజ్దాల సామరస్యాలయ్యింది.
నువ్వు నాలుక తెగ్గోస్తేనే కదా!
నిన్ను ఎడం కాలితో తన్ని
అల్లాహొఅక్బర్ నినాదామయ్యింది.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను
నేనసలు ప్రేమించనిదెప్పుడు?
నఖశిఖపర్యంతం ప్రేమికుడ్ని కదా!
తల్లిని,చెల్లిని,ఆలిని,ఆకలిని
మట్టిని,మృత్యువును
సమంగా ప్రేమించిన వాడ్ని
నిన్ను ప్రేమించలేనా!

నేనీ దేశ పౌరుడ్నని
నీకే రుజువులు చూపను?
ఎర్రకోట బురుజుల నడుగు
నా రక్తం మెరుగులు చూపుతుంది.
దేశ విముక్తికై నే ముద్దాడిన
ఉరికొయ్యల నడుగు
మరణించడమంటే జీవించడమని చెప్తాయి.

యిదిగో!
నన్ను కాన్సన్ట్రేషన్ క్యాంపుల్లో
బందీని చేస్తావా!
నా కాళ్లు పాతాళంలో
నా శిరస్సు ఆకాశంలో
నా దేహం దేహమంతా
భూమండలం నిండా
విస్తరించింది జాగ్రత్త!.



# 2024లో బ్యాంక్ సెలవులు..

జనవరి 1- సోమవారం. నూతన ఏడాది. దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు.
జనవరి 11- గురువారం. మిషినరీ డే. మిజోరంలోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 12- శుక్రవారం. స్వామి వివేకానంద జయంతి. పశ్చిమ్ బెంగాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 13- శనివారం. లోహ్రి. పంజాబ్తో పాటు ఇతర రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 14- ఆదివారం. సంక్రాంతి. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 15- సోమవారం. సంక్రాంతి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 16- మంగళవారం. తుసి పూజ. పశ్చిమ్ బెంగాల్- అసోంలోని బ్యాంక్లకు సెలవు
జనవరి 17- బుధవారం. గురు గోవింద్ సింగ్ జయంతి. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 23- సోమవారం. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 25- గురువారం. స్టేట్ డే. హిమాచల్ ప్రదేశ్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 26- శుక్రవారం. రిపబ్లిక్ డే. దేశవ్యాప్తంగా అన్ని బ్యాంక్లకు సెలవు.
జనవరి 27- శనివారం. నాలుగో శనివారం. అన్ని బ్యాంక్లకు సెలవు.
జనవరి 31- బుధవారం. మి-దామ్-మే- ఫి. అసోంలోని బ్యాంక్లకు సెలవు.
ఫిబ్రవరిజి
ఫిబ్రవరి 10- శనివారం. రెండో శనివారం. బ్యాంక్లకు హాలిడే..
ఫిబ్రవరి 15- గురువారం. లుయి- గాయ్- మి. మణిపూర్లోని బ్యాంక్లకు సెలవు.
ఫిబ్రవరి 19- సోమవారం. శివాజి జయంతి. మహారాష్ట్రలోని బ్యాంక్లకు సెలవు.
ఫిబ్రవరి 24- శనివారం. నాలుగో శనివారం.
మార్చ్..
మార్చ్ 8- శుక్రవారం. మహా శివరాత్రి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
మార్చ్ 12- మంగళవారం. రమాదాన్ ప్రారంభం (ఇంచుమించుగా)
మార్చ్ 23- శనివారం. భగత్ సింగ్ మార్టీడమ్ డే. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
మార్చ్ 25- సోమవారం. హోలీ పండుగ. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
మార్చ్ 29- శుక్రవారం. గుడ్ ఫ్రైడే. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
ఏప్రిల్..
ఏప్రిల్ 9- మంగళవారం ఉగాది. తెలుగు రాష్ట్రాలకు సెలవు.
ఏప్రిల్ 10- బుధవారం. ఈద్ ఇల్ ఫితర్. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
ఏప్రిల్ 13- రెండో శనివారం.
ఏప్రిల్ 14- ఆదివారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి.
ఏప్రిల్ 17- బుధవారం శ్రీరామ నవమి. అన్ని బ్యాంక్లకు సెలవు.
ఏప్రిల్21- ఆదివారం. మహావీర్ జయంతి.
ఏప్రిల్ 27- నాలుగో శనివారం.
మే నెల..
మే 1- బుధవారం మే డే. మహారాష్ట్ర డే. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
మే 8- బుధవారం. రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి. పశ్చిమ్ బెంగాల్లోని బ్యాంక్లకు సెలవు.
మే 11- రెండో శనివారం.
మే 25- నాలుగో శనివారం.
జూన్ ..
జూన్ 8- రెండో శనివారం.
జూన్ 9- ఆదివారం.
జూన్ 10- సోమవారం. గురు అర్జున్ దేవ్ మార్టీడమ్ డే. పంజాబ్లోని బ్యాంక్లకు సెలవు.
జూన్ 15- శనివారం. వైఎంఏ డే. మిజోరంలోని బ్యాంక్లకు సెలవు.
జూన్ 16- ఆదివారం. ఈద్ అల్ అదా. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
జూన్ 22- రెండో శనివారం.
జులై..
జులై 6- శనివారం. ఎంహెచ్ఏపీ డే. మిజోరం బ్యాంక్లకు సెలవు.
జులై 13- రెండో శనివారం.
జులై 14- ఆదివారం.
జులై 17- బుధవారం. మొహర్రం. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
జులై 27- నాలుగో శనివారం.
జులై 31- బుధవారం. హరియాణా- పంజాబ్ బ్యాంక్లకు సెలవు.%౦
%ఆగస్టు..
ఆగస్టు 10- రెండో శనివారం.
ఆగస్టు 15- గురువారం. స్వాతంత్ర్య దినోత్సవం.
ఆగస్టు 19- సోమవారం. రాఖీ. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
ఆగస్టు 24- నాలుగో శనివారం.
ఆగస్టు 26- సోమవారం. కృష్ణాష్టమి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్..
సెప్టెంబర్ 7- శనివారం. వినాయక చవితి. అన్ని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 8- ఆదివారం.
సెప్టెంబర్ 13- శుక్రవారం. రామ్దేవ్ జయంతి. రాజస్థాన్లోని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 14- శనివారం. ఓనమ్. కేరళ బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 14- రెండో శనివారం.
సెప్టెంబర్ 15- ఆదివారం.
సెప్టెంబర్ 16- సోమవారం. ఈద్ ఇ మిలాద్. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 17- మంగళవారం. ఇంద్రా జాత్రా. సిక్కింలోని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 18- బుధవారం. శ్రీ నారాయణ గురు జయంతి. కేరళ బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 21- శనివారం. శ్రీ నారాయణ గురు సమాధి. కేరళ బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 23- సోమవారం. హిరోస్ మార్టీడమ్ డే. హరియాణా బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 28- నాలుగో శనివారం.
అక్టోబర్..
అక్టోబర్ 2- బుధవారం మహాత్మా గాంధీ జయంతి. అన్ని బ్యాంక్లకు సెలవు.
అక్టోబర్ 10- గురువారం. మహా సప్తమి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
2024 : అక్టోబర్ 11- శుక్రవారం. మహా అష్టమి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
అక్టోబర్ 12- రెండో శనివారం. మహా నవమి. (విజయ దశమి తేదీలపై క్లారిటీ లేదు)
అక్టోబర్ 26- నాలుగో శనివారం.
అక్టోబర్ 31- గురువారం. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి. గుజరాత్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్లో ఇలా..
నవంబర్ 1- శుక్రవారం. స్థానిక పండుగలు. హరియాణా, పుదుచ్చెరి, కేరళ, కర్ణాటకలోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 2- శనివారం. సంవత్ న్యూ ఇయర్. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 7- ఛత్ పూజ. బిహార్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 9- రెండో శనివారం.
నవంబర్ 15- శుక్రవారం. గురు నానక్ జయంతి. పంజాబ్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 16- రెండో శనివారం.
నవంబర్ 18- సోమవారం. కనకదాస జయంతి. కర్ణాటకలోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 23- నాలుగో శనివారం.
డిసెంబర్లో ఇలా..
డిసెంబర్ 14- రెండో శనివారం.
డిసెంబర్ 25- బుధవారం. క్రిస్మస్. అన్ని బ్యాంక్లకు సెలవు.
డిసెంబర్ 28- నాలుగో శనివారం.

Ayurvedic Consultation Dr. Viswanath

9393990138

Post your ad on rajadhanivartalu.com

9440662699

Buy/Sell Rajadhani Plots - 9440662699

# కోవిడ్-నియంత్రణకు సిద్ధం

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులతోసమీక్ష నిర్వహించారు. కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 విస్తరిస్తున్న కారణంగా ముందస్తు చర్యలపై దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు, డి-టైప్ సిలిండర్లు కూడా సిద్ధంచేశామని తెలిపారు. 56,741 ఆక్సిజన్ బెడ్లు సిద్ధంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదన్న అధికారులు ఆస్పత్రిలో చేరే పరిస్థితులు లేకుండానే రికవరీ అవుతున్నారని వెల్లడించారు.. డెల్టా వేరియంట్ తరహా లక్షణాలు లేవని తేల్చిన అధికారులు.. అయితే జేఎన్-1కు వేగంగా విస్తరించే లక్షణం ఉందని వివరించారు. లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. పాజిటివ్ వచ్చిన శాంపిళ్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్లో పరిశీలిస్తున్నామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ పెడుతున్నామన్నారు. అలాగే ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఇబ్బంది పడేవారికి అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయి.

ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వ పరంగా ఆక్సిజన్ ఇన్ఫ్రాను సిద్ధంచేస్తున్నామన్నారు. పీఎస్ఏ ప్లాంట్లు నడిపి సత్వర వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ వేరియంట్ వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్తున్నారని సీఎం జగన్ తెలిపారు. కొత్తవేరియంట్ లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై విలేజ్ క్లినిక్స్ స్టాఫ్కు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# సెలవు ఇవ్వండి

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న రామమందిర ప్రాణ ప్రతిష్ట (పవిత్రోత్సవం) జనవరి 22, 2024న జరగనుంది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ (%ఎవ్హా%) ఓ కీలక డిమాండ్ చేస్తోంది. ఆరోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ ఎల్జీ వినయ్ కుమార్ సక్సేనా, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్లకు లేఖ రాశారు.

రామమందిర ప్రాణ ప్రతిష్టకు ఇప్పటికే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వివిధ రంగాలకు చెందిన వందలాది మంది ప్రముఖులకు ఆహ్వానాలు పంపింది. కాశీ విశ్వనాథ్, వైష్ణో దేవి వంటి ప్రధాన ఆలయాల అధిపతులు, మతపరమైన, రాజ్యాంగ సంస్థల ప్రతినిధులను కూడా ఆహ్వానించినట్లు ట్రస్ట్ తెలిపింది. వీరితో పాటు ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా, కేరళకు చెందిన మాతా అమృతానందమయి, యోగా గురువు బాబా రామ్దేవ్, సినీ తారలు రజనీకాంత్, అమితాబ్ బచ్చన్ , మాధురీ దీక్షిత్ , అరుణ్ గోవిల్, సినీ దర్శకుడు మధుర్ భండార్కర్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు ముఖేష్ అంబానీ , అనిల్ అంబానీ, ప్రముఖ చిత్రకారుడు వాసుదేవ్ కామత్, నీలేష్ దేశాయ్ లాంటి ప్రముఖులను సైతం ఈ వేడుకకు ఆహ్వానించారు.

శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు ప్రారంభించినట్లు అయోధ్య మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఇంతకుమునుపే తెలిపారు. భక్తుల కోసం ఫైబర్ మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని, నిర్ణీత ప్రదేశాల్లో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేస్తామని అయోధ్య మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చెప్పారు. రామ జన్మభూమి కాంప్లెక్స్లో 'రామ్ కథా కుంజ్' కారిడార్ నిర్మితమవుతోందని, ఇది రాముడి జీవితంలోని 108 సంఘటనలను ప్రదర్శించే పట్టికను ప్రదర్శిస్తుందన్నారు.

# క్రిస్మస్ పాటలు పాడిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్




**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
వృతిరీత్యా ఎప్పుడు బిజీబిజీగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ క్రిస్మస్ వేడుకల్లో సందడి చేశారు. అతిథులతో కలిసి క్రిస్మస్ పాటలు పాడి.. అందరిలోనూ ఉత్సాహం నింపారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించింది. ఈ వేడుకలకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పాటలను జస్టిస్ డీవై చంద్రచూడ్ పాడారు. ఇప్పుడు ఈ పాటలు వైరల్గా మారాయి.

వేదికపై వెళ్లిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, వేడుకల్లో పాటలు పడుతున్న వారిని అనుకరించారు. మైక్ పట్టుకుని.. వారితో పాటు పాటలు పాడి సందడి చేశారు. అంతేకాదు.. మిగతా వారిని కూడా ఎంకరేజ్ చేస్తూ మరింత హుషారెత్తించారు. మరోవైపు.. చీఫ్ జస్టిస్ రాకతో వేడుకల్లో పాల్గొన్నవారంతా హర్షం వ్యక్తం చేశారు. మణిపూర్ మారణహోమం తర్వాత క్రైస్తవుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతిందని, వారికి భరోసా కల్పిస్తూ జస్టిస్ చంద్రచూడ్ పాటలు పాడారని సామాజికవేత్తలు విశ్లేషిస్తున్నారు.



## డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా!



## మళ్లీ భర్త విఘ్నేశ్ శివన్ డైరెక్షన్‌లో నయనతార!

## మడకశిర తహాసీల్దార్ సస్పెన్షన్

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం మడకశిర తహాశీల్దార్ ముర్షావలి అవినీతి అంశంపై మాట్లాడినందుకు సస్పెండ్ చేశారు. ఏకారణంతో అయినా లంచం తీసుకోవడం సమర్థనీయం కాదు. అయితే ముర్షావలి లేవనెత్తిన సమస్యపైనా ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పభుత్వంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ముర్షావలి వివరించారు. వ్యవస్థలు ఎంత నిర్వీర్యం అయ్యాయో తద్వారా తెలుస్తోంది. వీడియో ద్వారా ముర్షావల్లి వెల్లడించిన సమస్య పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టకుండా సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ చర్య చూస్తుంటే వ్యాధికి కాకుండా వ్యాధి లక్షణాలకు చికిత్స చేస్తున్నట్లు ఉంది. ముర్షావలి సస్పెన్షన్ ఆర్డర్ను ఉపసంహరించుకుని సమస్యకు మూలంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి.

ముర్షావలి ప్రకటన ద్వారా పరిస్థితుల గురించి తెలుసుకొని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి.

## పిరియాడికల్ లేబర్ ఫోర్స్ నివేదిక ఆధారంగా ఈనాడులో ప్రచురితమైన వార్తలు తప్పని నిరూపించగలరా?!

- టీడీపీ ఎంపి కనకమేడల రవీంద్రకుమార్
- సాక్షి టీవీని వెంటబెట్టుకురండి ప్రజా క్షేత్రంలోకి వెళ్లి నిజానిజాలు తేల్చుకుందాంలి
-రామోజీరావు ఎక్కడ ఏ వార్త రాసి డబ్బులు సంపాదించారో నిరూపించగలరా?

రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోంది
రాష్ట్రంలో ప్రజా ధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని టీడీపీ ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ తెలిపారు.

జగన్ ప్రభుత్వ ధనాన్ని రెండు రకాలుగా దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వ స్కీములపేరుతో స్కాములకు పాల్పడుతున్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ కార్యక్రమాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం, జగన్ పాలనా వైఫల్యాలు అడుగడుగునా కనబడుతున్నాయి. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్తోంది. కక్షపూరిత రాజకీయాలతో కాలం వెళ్లబుచ్చుతోంది. రాష్ట్రంలో విధ్వంసకాన్ని సృష్టించడం తప్ప అభివృద్ధి శూన్యం. ప్రభుత్వం ప్రజాస్వామిక, ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోంది. ప్రభుత్వ లోపాలు ఎత్తిచూపితే, అవినీతిని ప్రశ్నిస్తే కక్షగట్టి కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టినవారిని అర్ధరాత్రిళ్లు నిర్బంధిస్తున్నారు. వారిని ఊరూరా తిప్పి వేధిస్తున్నారు. పాలనా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోంది. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోంది. కారణం పరిశ్రమలను వెళ్లగొట్టడం, కొత్త పరిశ్రలను రాకుండా చేయడమే. రాష్ట్రానికి రావాల్సిన సుమారు లక్షా పాతిక కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి రాకుండా భయపెట్టి పారిపోయేలా చేశారు. పరిశ్రమలు రాకుండా పారిశ్రామికులను భయపెట్టి పలాయనం చిత్తగించేలా చేశారు. ఆసియా పేపర్, జాకీ ఇండస్ట్రీస్, లూలూ గ్రూప్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఫ్రాంక్లిన్ అండ్ టెంపుల్, డేటా సెంటర్, అమర్ రాజా బ్యాటరీస్ లతో చేసుకున్న ఎంఓయూలు కంపెనీలు క్లోజ్ చేశాయి. దాదాపు 2 లక్షల ఉద్యోగస్థులు రోడ్ల పాలయ్యారు. కావాలని కక్ష కట్టి పరిశ్రమలను తరిమేసినట్లు ఈనాడులో ఆర్టికల్ కూడా ప్రచురితమైంది. పట్టభద్రులు నిరుద్యోగంలో నెంబర్ వన్ అని కేంద్ర ప్రభుత్వ వార్షిక నివేదికలో వచ్చింది. ఆ నివేదికను కూడా ఈనాడులో ప్రచురితమైంది. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ నివేదిక దాన్ని స్పష్టం చేసింది. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం రాష్ట్రంలో డిగ్రీ చదివినవారిలో నిరుద్యోగ రేటు 24 శాతం ఉంది. ఇది నెంబర్ వన్. ఆ తరువాతే ఇతర రాష్ట్రాలు. రాష్ట్రంలో రోజుకొక నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ప్రతి ఏడాది డీఎస్సీలు వేస్తామని హామీలిచ్చి మరిచారు, గ్రూప్ వన్, గ్రూప్ 2 పరీక్షలు లేక నాలుగేళ్లల్లో మొత్తం 1,340 మంది బలవన్మరణం పొందారు. పరిశ్రమలు మూతపడడంతో నిరుద్యోగం తాండవిస్తోంది.

రాష్ట్రంలో జగన్ వచ్చాక రాజకీయ కక్షలు పెరిగాయి.రాష్ట్రంలో జగన్ వచ్చాక రాజకీయ కక్షలు పెరిగాయి. పారిశ్రామికవేత్తలను వ్యాపారాల్లో వాటాలు ఇవ్వమంటారు.50 శాతం వాటాలు ఇవ్వాలి. ఖర్చులు వారే పెట్టుకోవాలి. ఇదెక్కడి న్యాయం? పరిశ్రమలు ప్రభుత్వానికి50 వాతం వాటాలు ఇవ్వలేకపోయాయి. దీంతో ప్రబుత్వ యంతాంగం కేసులు పెట్టడం మొదలుపెట్టారు. అమర్ రాజ విషయంలో ఈ సంఘటన స్వయంగా చూశాం. పెట్టుబడి పెట్టనివ్వరు, బెదిరిస్తారు. సంపాదన లో వాటాలు కావాలి. విధ్వంసకరమైన పాలన రాష్ట్రంలో జరుగుతున్నందున పరిశ్రమలు తరలిపోయాయి. నిరుద్యోగులు రోడ్డున పడ్డారు. రాజకీయ పరంగా ప్రతిపక్ష నాయకుల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. లేబర్ ఫోర్స్ నివేదిక తప్పా? నిజమా? అనేదానిపై సమాధానమివ్వాలి.

